
JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక :319 08 బుధవారం జూలై 2026 ఎడిటర్ :గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 10 రూ.5




# గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్ కు ప్రాధాన్యం

**జనసైన్యం సిటి**

గురుకులాలు, హాస్టళ్లు ప్రారంభమై 20 రోజులు పూర్తైన నేపథ్యంలో గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకులాలు, హాస్టళ్లు పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన క్లీన్ అండ్ గ్రీన్ వాతావరణంలో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూను అన్ని గురుకులాలు, హాస్టళ్లలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారులు (డీబీసీవోలు) క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు తరచూ గురుకులాలు, హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు. స్టడీ సర్కిల్స్‌లో మరింత నాణ్యత పెంపొందించేందుకు, సివిల్స్‌తో పాటు వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న స్టడీ సర్కిల్స్ విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూలై 16 నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న కులవృత్తుల మేళాలో అన్ని కులాల సంప్రదాయ వృత్తిదారులకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే కుట్టు మిషన్ పథకం అమలు కోసం సమగ్ర విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ఉపాధి అవకాశాలను పెంచాలని, ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేసి అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఐఐటీలు, ఐఐఎంలలో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులకు అందించే ల్యాప్‌టాప్‌ల పంపిణీపై సమగ్ర నివేదిక సమర్పించాలని మంత్రి ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్, గురుకులాల కార్యదర్శి ఆకస్మికంగా గురుకులాలు, హాస్టళ్లను తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల శిక్షణ పూర్తి చేసుకొని కిట్లు అందని జిల్లాల్లో వెంటనే పంపిణీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమాయాదేవి, గురుకులాల కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్



శ్వేత కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రేయన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు

# అల్ఫోర్స్ ఊట్కూరి రవీందర్ రెడ్డికి అభినందనలు

**జనసైన్యం సిటీ**

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలకు జాతీయ స్థాయి "బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు-2026" లభించడం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలిపిన AIFB కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ .ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న కళాశాల ఛైర్మన్ శ్రీ ఊట్కూరి రవీందర్ రెడ్డి గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన AIFB కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారికి అద్భుతమైన ఉద్యోగ మరియు కెరీర్ అవకాశాలను కల్పిస్తూ మీరు చేస్తున్న కృషికి ఇది ఒక గొప్ప గుర్తింపు.మీ నాయకత్వంలో కళాశాల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యా రంగంలో మరెన్నో అద్భుతమైన విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# అంగన్ వాడీల పౌష్టికాహారం అందించాలి.



**జనసైన్యం సిటీ**

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం బుగ్గారం మండలం యశ్వంత్ రావు పేట గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్ వాడీ కేంద్రాన్ని మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బాలింతల విషయంలో సైతం ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటుందని మంత్రి వివరించారు. అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మంత్రి పేర్కొన్నారు.అనంతరం యశ్వంతరావు పేట గ్రామానికి చెందిన షేక్ సమిద్ తమ్ముడు షేక్ సమీర్ వివాహము ఈనెల 6వ తేదిన జరుగగా మంగళవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీర్ దంపతులను వారి ఇంటి వద్ద ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి వెంట గ్రామ సర్పంచ్ ఉరుమట్ల లక్ష్మీ బుచ్చయ్య, మాజీ జెడ్పిటీసీ బాధినేని రాజేందర్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు పదవీ విరమణ మాత్రమే..వ్యక్తిత్వానికి కాదు




**జనసైన్యం సిటీ**

ఇరిగేషన్ ఇంజనీర్ రైతు ఆశలను ప్రవహింపజేసే మహోన్నత శిల్పి - జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్: నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్: ఇంజనీర్‌గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన చొల్లేటి బుచ్చిరెడ్డి గారి సన్మాన సభ వీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉద్యోగుల సమక్షంలో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, చొల్లేటి బుచ్చిరెడ్డి గారు ఉద్యోగానికి మాత్రమే పదవీ విరమణ పొందారని, వారి సేవా తపనకు, నిజాయితీకి, మానవీయ విలువలకు పదవీ విరమణ ఉండదన్నారు. పదవీ విరమణ వేడుకలో తల్లిదండ్రులు, బంధువులను సంప్రదాయబద్ధంగా సన్మానించడం ద్వారా కుటుంబ విలువలు, భారతీయ సంస్కృతిని చాటిచెప్పిన ఆదర్శ వ్యక్తిగా నిలిచారని కొనియాడారు.

జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్, టి ఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇరిగేషన్ ఇంజనీర్ కేవలం కాలువలు నిర్మించే అధికారి కాదని, రైతు ఆశలను సాకారం చేసి వేలాది కుటుంబాల జీవితాల్లో సంతోషాన్ని నింపే మహోన్నత శిల్పి అని అన్నారు. డాక్టర్ ఒక మనిషి ప్రాణాన్ని కాపాడితే, ఇరిగేషన్ ఇంజనీర్ వేలాది రైతు కుటుంబాల జీవనాధారాన్ని కాపాడుతాడని పేర్కొన్నారు. చొల్లేటి బుచ్చిరెడ్డి గారు సౌమ్య స్వభావి, ఆ జాతశత్రువు, కల్మషం లేని వ్యక్తిగా ఉద్యోగుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, పదవీ విరమణ ఉద్యోగానికే తప్ప వారి సేవలకు, వ్యక్తిత్వానికి కాదని, వారి జీవితం ప్రతి ఉద్యోగికి ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్, టి ఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు, కన్వీనర్, టీజీవో జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్ గౌడ్, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్, సర్దార్ హరిమేందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, మామిడి రమేష్, దేవానంద్, సమరసేన్, అభినవ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పోలు కిషన్ నాగరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

కొడిమ్యాల, . జన సైన్యం న్యూస్.

కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు బండారి నరేష్ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బండారి నరేష్ మాట్లాడుతూ, మాదిగ జాతి ముద్దుబిడ్డగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, మాదిగల హక్కులు, భవిష్యత్తు కోసం మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేస్తున్న నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు.ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షులు బొక్కెం శ్రీనివాస్, దుబ్బాక వరుణ్, రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకుడు కొత్తూరి స్వామి, మాజీ ఎంపీటీసీ సురుగు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, బల్కం మల్లేష్ యాదవ్, గడ్డం చంద్రమోహన్ రెడ్డి, పులి వెంకటేష్, పర్లపల్లి ప్రభుదాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంద కృష్ణా మాదిగ జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటీ**

ఘనంగా మంద కృష్ణా మాదిగ జన్మదిన వేడుకలతో పాటు mrps ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్న ఇల్లంతకుంట మండల mrps నాయకులు....రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈరోజు MRPS. 32వ ఆవిర్భావ దినోత్సవం ఇల్లంతకుంట మండల కేంద్రంలోMRPS అధ్యక్షులు మంద రాజు మాదిగ గారి అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది తదనంతరం MRPS వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత మంద కృష్ణ మాదిగ గారి 62 వ జన్మ దినం ఘనంగా జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు. కాసుపాక సురేష్ , కార్యదర్శి బొడ్డు వెంకటేశం , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య , సీనియర్ నాయకులు. గుండెటి రాజు, కాసుపాక శంకర్ , బడుగు లింగం మచ్చ ప్రభాకర్ , మచ్చ రాజలింగం , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం ,బెజ్జంకి రమేష్, శ్రీనివాస్ , వీ౹ాలా గ్రామ శాఖ అధ్యక్షులు. మంద రవి, ప్రభాకర్ , మంద రాజు, అనిల్ పాల్గొన్నారు.

# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ పి.ఐ.సి. కమిటీ బాధ్యతల స్వీకరణ.



**జనసైన్యం సిటీ**

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్-ఛార్జ్ (PIC) చైర్మన్‌గా శ్రీ గడ్డం విలాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ సహకార ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు, ఎన్నికలకు ముందు ఉన్న పాత పి.ఐ.సి. కమిటీని యథావిధిగా కొనసాగించాల్సిందిగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే, ఆ కమిటీ ఈరోజు అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించింది.ఈ కార్యక్రమంలో ఎన్నికలకు ముందు ఉన్న పి.ఐ.సి. కమిటీ సభ్యులుగా మదుపు మోహన్, లక్ష్మణ్ రాజు, విద్యాసాగర్, సందీప్, ముక్క భాస్కర్, ముల లక్ష్మి, షామియోద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మరియు మార్క రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సి.ఇ.ఓ శ్రీ నునుగొండ శ్రీనివాస్ మరియు బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎలుక సుధాకర్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-XII లో భాగంగా విస్తృత తనిఖీలు



**జనసైన్యం సిటీ**

కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-XII కార్యక్రమంలో భాగంగా, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంపత్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) బృందంతో కలిసి కరీంనగర్ అర్బన్ పరిధిలోని భవన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు, హోటళ్లు మరియు ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతు తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, అక్రమ రవాణాకు గురైన పిల్లలు ఎవరైనా ఉన్నారా అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించామని అన్నారు. తనిఖీల సమయంలో కార్మికులు, హోటల్ యజమానులు మరియు సంబంధిత నిర్వాహకులతో మాట్లాడి బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించామని,అదేవిధంగా, ఎక్కడైనా తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు లేదా అక్రమ రవాణాకు గురైన పిల్లలు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నంబర్‌కు లేదా 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ప్రతి చిన్నారికి రక్షణ కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) బృందశీ మల్లేశం, సురేందర్ పాల్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# వీడియో గేమ్స్ ప్లాట్‌ఫారమ్‌ల ప్రపంచాన్ని ఆస్వాదిద్దాం

**(జూలై 08న "ప్రపంచ వీడియో గేమ్ దినోత్సవం" సందర్భంగా)**

ఆచార్య : మధుసూదన్ రెడ్డి బుర్ర

వీడియో గేమ్ అని పిలువబడే అద్భుతమైన డిజిటల్



ప్లాట్‌ఫామ్‌లను అన్ని రూపాల్లో ఆస్వాదించడానికి, అభినందించడానికి, ప్రచారం చేయడానికి ప్రతి సంవత్సరం జూలై 8న జాతీయ వీడియో గేమ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1980ల నాటి ఆర్కేడ్ క్లాసిక్స్ నుండి నేటి విస్తారమైన ఓపెన్ వరల్డ్ వరకు ఈ మాధ్యమం చుట్టూ ఉన్న కళాత్మకత, నైపుణ్యం మరియు కమ్యూనిటీని గుర్తించడానికి ఈ రోజును కేటాయిస్తారు. ఇది ఆడుకోవడానికే నిర్మించబడిన రోజు, కాబట్టి దీనిని జరుపుకోవడానికి ఉత్తమ మార్గం కంట్రోలర్‌ను చేతిలోకి తీసుకోవడమే.

**జాతీయ వీడియో గేమ్ దినోత్సవం-2026:**

జాతీయ వీడియో గేమ్ దినోత్సవం వేదికగా చిన్ననాటి ఇష్టమైన వీడియోను మళ్లీ చూడటం, గేమ్ నైట్ నిర్వహించడం, సరికొత్త టైటిల్‌ను ప్రయత్నించడం, రెట్రో ఆర్కేడ్‌ను సందర్శించడం, ఇండి గేమ్స్‌ను అన్వేషించడం, స్ట్రీమ్‌ను చూడటం, మీరు ఎప్పుడూ పూర్తి చేయని గేమ్‌ను పూర్తి చేయడం, గేమింగ్‌కు కొత్త వారిని పరిచయం చేయడం వంటి అనేక విధాలుగా జరుపుకోవచ్చు. వినోదం, సంస్కృతి మరియు క్రీడలలో కూడా వీడియో గేమ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇది డెవలపర్‌లను, వాటిని రూపొందించే కళాకారులను, తమ నైపుణ్యాన్ని తీవ్రమైన అభిరుచిగా మార్చుకున్న ఆటగాళ్లను గౌరవిస్తుంది. దీనిని సాధారణ మొబైల్ ప్లేయర్‌లు, అంకితభావం గల ఔత్సాహికులు ఇద్దరూ ఆస్వాదిస్తారు, ఇది ఏ ఒక్క ప్లాట్‌ఫారమ్ లేదా జానర్‌కు పరిమితం కాదు.

**వీడియో గేమ్‌ల చరిత్ర:**

వీడియో గేమ్ చరిత్ర 1940లో డాక్టర్ ఎడ్వర్డ్ ఉష్లర్ మొదటి వీడియో గేమింగ్ యంత్రాన్ని ఆవిష్కరించడంతో ప్రారంభమైంది. తరువాత, ఫ్రాంక్ సిఫాల్డి, ఇది మొదటిసారిగా 08 జూలై 1991న చేజ్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో కనిపించిందని కనుగొన్నారు. 1997 నాటికి సెప్టెంబర్ 13న "జాతీయ వీడియో గేమ్స్ దినోత్సవాన్ని", అలాగే జూలై 8న కూడా "జాతీయ వీడియో గేమ్ దినోత్సవం"గా పాటించడానికి పేరు మార్చారు. కేవలం వినోదానికి మించి, కథలు చెప్పడం, సంగీతం, కళ, పోటీ క్రీడలను తీర్చిదిద్దుతూ, ఆటలు ఎలా ఒక నిజమైన సాంస్కృతిక శక్తిగా మారాయో ఈ రోజు హైలైట్ చేస్తుంది. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా గేమింగ్ మారథాన్‌లను నిర్వహించడం, చిన్ననాటి క్లాసిక్‌లను తిరిగి చూడటం, గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో ప్రత్యేక ప్రమోషన్‌ల ద్వారా వీడియో గేమ్‌లను జరుపుకుంటారు. గేమింగ్ ఒక భారీ డిజిటల్ కమ్యూనిటీగా అభివృద్ధి చెందినందున, అభిమానులు ఏడాది పొడవునా విడుదలయ్యే కొత్త టైటిల్స్‌ను కలిసి కనుగొని వీక్షించవచ్చు.

ఒక్కరే ఒంటరిగా ఒక సింగిల్ ప్లేయర్ గేమ్ యొక్క గొప్ప ప్రపంచాన్ని అన్వేషిస్తూ సమయం గడపడం అయినా, లేదా స్నేహితులతో కలిసి సరదాగా కబుర్లు చెప్పుకోవడం అయినా, ఈ రోజును జరుపుకోవడానికి తప్పు పద్ధతి అంటూ ఏదీ లేదు. మీ కళ్ళు మరియు నడుము ఆరోగ్యం కోసం విరామం తీసుకోవడం మాత్రం మర్చిపోకండి.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్,మేయర్



25 వ డివిజన్ బుట్టిరాజరాం కాలనీలో సుడా నిధులు రూ 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు.స్థానిక కార్పొరేటర్ గంట శ్రీనివాస్ ప్రతిపాదనల మేరకు సుడా నిధులతో డ్రైనేజీ పనులు చేపట్టామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా వివిధ రకాల నిధులు ద్వారా అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తామని అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంట కల్యాణి,దండి రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అగ్గడి జగన్,ఖాదిర్,గౌస్ ఖాన్,అక్బర్, హైదర్, రాజారాం,మొగిలి, రాసూరి శ్రీను,అగ్గడి వరుణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

ఒక రాష్ట్ర అభివృద్ధిని కొలిచే అసలు ప్రమాణం ఎన్ని ఫ్లైఓవర్లు నిర్మించిందన్నది కాదు. ఎన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసిందన్నదే. ఎందుకంటే రహదారులు వర్తమానాన్ని నిర్మిస్తే, పాఠశాలలు భవిష్యత్తును నిర్మిస్తాయి. అలాంటి ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను భారీగా తగ్గించే ఆలోచన తెలంగాణలో చర్చకు రావడం సహజంగానే ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ప్రభుత్వం చెప్పే ఉద్దేశం పరిపాలనా సామర్థ్యాన్ని పెంచడమే కావచ్చు. కానీ ఫలితం మాత్రం వేలాది గ్రామీణ, పేద, దళిత, ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యా అవకాశాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందన్న ఆందోళనను విస్మరించలేం. ఇదే విషయాన్ని పలువురు విద్యావేత్తలు బహిరంగంగా హెచ్చరిస్తూ ప్రభుత్వాన్ని పునరాలోచించాలని కోరుతున్నారు.

భారత రాజ్యాంగం విద్యను కేవలం ఒక ప్రభుత్వ పథకంగా చూడలేదు. ప్రతి చిన్నారి హక్కుగా గుర్తించింది. ఆ హక్కును అమలు చేయడానికి విద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చింది. అంటే పిల్లవాడే పాఠశాల కోసం తిరగాల్సిన అవసరం లేదు; పాఠశాలే పిల్లవాడి వద్దకు చేరాలి. ఇదే సంక్షేమ రాజ్యపు ప్రాథమిక సూత్రం. అలాంటప్పుడు విద్యార్థుల సంఖ్య తగ్గిందనే కారణంతో పాఠశాలలను మూసివేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఎందుకు విద్యార్థుల సంఖ్య తగ్గిందో గుర్తించడం, ఆ కారణాలను సరిదిద్దడమే ప్రభుత్వ బాధ్యత. జ్వరం వచ్చిన రోగికి చికిత్స చేయకుండా శరీర భాగాన్నే తొలగించినట్లుగా పాఠశాలలను మూసివేయడం సమస్యను మరింత తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది.

తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్యపై అనేక కమిటీలు, విద్యా నిపుణులు ఒకే విషయాన్ని పదేపదే చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్య అందుబాటులో ఉండాలి, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచాలి అని సూచించారు. ఇటీవల వివిధ విద్యా కమిషన్లు కూడా విద్యా నాణ్యతను పెంచడం, ప్రభుత్వ పాఠశాలలను సమాజానికి కేంద్రాలుగా తీర్చిదిద్దడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను పునర్నిర్మించడం వంటి సూచనలు చేశాయి. ఎక్కడా "పాఠశాలలను తగ్గించడం ద్వారానే విద్య మెరుగవుతుంది" అనే సిఫార్సు కనిపించదు.

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు చేసిన ఎన్నికల హామీల్లో ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, విద్యపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచుతామని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తామని చెప్పింది. ఆ హామీలు ప్రజల్లో ఆశలు నింపాయి. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు పాఠశాలల సంఖ్య తగ్గించే దిశగా అడుగులు పడుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో కలిగితే అది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు; ప్రజలకు ఇచ్చిన మాటపై ప్రశ్నలు లేవనెత్తే పరిస్థితి కూడా అవుతుంది.

దేశవ్యాప్తంగా గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ విద్య క్రమంగా ప్రైవేటీకరణ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఒకవైపు ప్రైవేటు పాఠశాలలకు విస్తృత అవకాశాలు కల్పిస్తూనే, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో పెట్టుబడులు తగ్గించడం వల్ల సాధారణ ప్రజల్లో కూడా "ప్రభుత్వ పాఠశాలలు బాగోలేవు" అనే భావన పెరిగింది. వాస్తవానికి ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడటానికి ప్రధాన కారణం విద్యార్థులు కాదు; ప్రభుత్వాల నిర్లక్ష్యం. ఉపాధ్యాయుల కొరత, తగిన తరగతి గదులు లేకపోవడం, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ సౌకర్యాల లేమి, నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వంటి సమస్యలు విద్యా ప్రమాణాలను దెబ్బతీశాయి.

విద్యా రంగంలో ప్రపంచ అనుభవాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. విద్యలో ముందంజలో ఉన్న ఫిన్లాండ్, దక్షిణ కొరియా, జపాన్ వంటి దేశాలు విద్యార్థుల సంఖ్య తగ్గిందనే కారణంతో గ్రామీణ పాఠశాలలను మూసివేయలేదు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వాటిని బలోపేతం చేశాయి. ఎందుకంటే ఒక గ్రామంలో పాఠశాల మూసివేయడం అంటే అక్కడి పిల్లలకు మాత్రమే కాదు, ఆ గ్రామ భవిష్యత్తుకే తాళం వేయడమేనని వారు అర్థం చేసుకున్నారు.

గ్రామీణ తెలంగాణ వాస్తవ పరిస్థితులు కూడా అదే చెబుతున్నాయి. ఒక చిన్నారి రోజూ అనేక కిలోమీటర్లు ప్రయాణించి చదువుకోవడం అందరికీ సాధ్యం కాదు. ముఖ్యంగా బాలికలు, దళితులు, ఆదివాసీలు, అత్యంత పేద కుటుంబాల పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో ముందుగా విద్యనే వదులుకుంటారు. దేశవ్యాప్తంగా గతంలో జరిగిన అనుభవాలు కూడా పాఠశాలలు దూరమైనప్పుడు డ్రాపౌట్లు పెరుగుతాయని నిరూపించాయి. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో పాఠశాల అందుబాటులో లేకపోవడం జీవితాంతం విద్యకు దూరమయ్యే పరిస్థితులను సృష్టిస్తుంది. ఈ వాస్తవాన్ని విస్మరించి తీసుకునే ఏ నిర్ణయమైనా సామాజిక న్యాయానికి విరుద్ధంగానే మిగులుతుంది.

ప్రభుత్వ విద్య అనేది కేవలం పేదల కోసం నడిచే సంక్షేమ కార్యక్రమం కాదు. అది సమాన అవకాశాల ప్రజాస్వామ్యానికి పునాది. ఒకే తరగతి గదిలో రైతు బిడ్డ, కూలీ బిడ్డ, ఉద్యోగి బిడ్డ కలిసి చదివినప్పుడే సమాజంలో సమానత్వం బలపడుతుంది. ప్రభుత్వ విద్య బలహీనపడితే సమాజం రెండు వర్గాలుగా విడిపోతుంది. ఒకవైపు నాణ్యమైన ప్రైవేటు విద్య కొనగలిగినవారు, మరోవైపు విద్యా అవకాశాలే కోల్పోయినవారు. ఆ అంతరాన్ని తర్వాత ఏ సంక్షేమ పథకమూ పూడ్చలేదు.

అందుకే పాఠశాలల సంఖ్యను తగ్గించడం కంటే, ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసాన్ని తిరిగి నిర్మించడం అత్యవసరం. విద్యార్థులు ఎందుకు ప్రభుత్వ పాఠశాలలను వదిలిపెడుతున్నారు? ఎందుకు ప్రైవేటు విద్య వైపు మొగ్గుచూపుతున్నారు? ప్రభుత్వ పాఠశాలలను ఎలా ఆకర్షణీయంగా మార్చాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకకుండా కేవలం సంఖ్యల ఆధారంగా తీసుకునే



నిర్ణయాలు భవిష్యత్తులో రాష్ట్రానికి తీవ్రమైన మూల్యం చెల్లించే పరిస్థితిని తీసుకొస్తుంది. విద్యార్థుల నమోదు తగ్గిందని చెబితే, దానికి కారణాలు ఏమిటో ముందుగా ప్రభుత్వం నిజాయితీగా పరిశీలించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు లేకపోతే, మరుగుదొడ్డి లేకపోతే, తాగునీరు అందుబాటులో లేకపోతే, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ తరగతి గదులు లేకపోతే, తల్లిదండ్రులు తమ పిల్లలను వేరే పాఠశాలకు పంపడాన్ని ఎలా తప్పుపడతారు? లోపాలను సరిచేయాల్సిన వ్యవస్థే చివరకు "విద్యార్థులు లేరు" అని చెప్పి పాఠశాలకే తాళం వేయాలనుకోవడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం తప్ప, విద్యా సంస్కరణ కాదు. విద్యార్థులను కోల్పోయిన పాఠశాలను మూసివేయడం కంటే, ఆ పాఠశాలను ఎందుకు కోల్పోయామనే ప్రశ్నకు సమాధానం వెతకడం ప్రభుత్వ బాధ్యత.

తెలంగాణలో విద్యా రంగంపై పనిచేసిన పలువురు విద్యావేత్తలు, కమిషన్లు పదేపదే ఒకే విషయాన్ని నొక్కిచెప్పాయి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా సమాజంలో సమాన అవకాశాలు సాధ్యం కావని వారు హెచ్చరించారు. ఉపాధ్యాయ నియామకాలు, నిరంతర శిక్షణ, స్థానిక భాషలో బోధన, క్రమంగా ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఆధునిక సాంకేతిక వనరులు, సమర్థవంతమైన పర్యవేక్షణ, గ్రామస్థాయి విద్యా కమిటీల బలోపేతం వంటి చర్యలే విద్యా నాణ్యతను పెంచుతాయని సూచించారు. ఈ సూచనలను అమలు చేయకుండా పాఠశాలల సంఖ్య తగ్గించడం ద్వారా విద్యా సమస్యలు పరిష్కారమవుతాయని భావించడం వాస్తవాలకు దూరమైన ఆలోచన. భారతదేశంలో ప్రభుత్వ పాఠశాలలు కేవలం విద్యా కేంద్రాలు మాత్రమే కావు. అవి సామాజిక న్యాయానికి ప్రతీకలు. ఎన్నో పేద కుటుంబాల్లో తొలి తరం చదువుకున్న వారు ప్రభుత్వ పాఠశాలల నుంచే వెలువడ్డారు. వేలాది మంది వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, న్యాయమూర్తులు, ఉపాధ్యాయులు, పరిపాలనా అధికారులు, రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ తొలి అక్షరాభ్యాసం చేశారు. అలాంటి వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో బలహీనపరచడం అంటే భవిష్యత్తు తరాల సామాజిక చలనశీలతను అడ్డుకోవడమే. ప్రపంచవ్యాప్తంగా విద్యపై ఎక్కువ పెట్టుబడి పెట్టిన దేశాలే ఆర్థికంగా, శాస్త్రసాంకేతికంగా ముందంజలో ఉన్నాయనేది నిరూపితమైన వాస్తవం. విద్యపై చేసే ఖర్చు వ్యయం కాదు; మానవ వనరులపై పెట్టుబడి. ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న దేశాలు విద్యను ఖర్చు తగ్గించే శాఖగా కాకుండా అభివృద్ధికి పునాదిగా చూశాయి. భారతదేశంలోని అనేక విద్యా విధానాలు కూడా ఇదే దిశగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని స్పష్టం చేశాయి. అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే సంకేతాలు పంపడం ప్రజల్లో ప్రభుత్వ విద్యపై విశ్వాసాన్ని మరింత దెబ్బతీసే ప్రమాదం ఉంది.

ప్రభుత్వం ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వ పాఠశాల మూసివేయడం అంటే కేవలం ఒక భవనాన్ని మూసివేయడం కాదు. ఒక గ్రామంలో విద్యపై ఆశలను మూసివేయడం. ఒక బాలిక చదువు మధ్యలో ఆగిపోయే ప్రమాదాన్ని పెంచడం. పేద కుటుంబంపై అదనపు ఆర్థిక భారం మోపడం. చిన్నారులను ఎక్కువ దూరం ప్రయాణించే పరిస్థితిలోకి నెట్టడం. చివరకు బాలకార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను, డ్రాపౌట్లు పెరిగే అవకాశాలను పెంపొందించడం అవుతుంది. అలాగే సామాజిక సమస్యలకు పరోక్షంగా మార్గాన్ని సుగమం చేయడం అవుతుంది. ఈ పరిణామాలను ఒకసారి తిరిగి వెనక్కి తిప్పడం చాలా కష్టం.

ఇటీవలి కాలంలో విద్యపై ప్రభుత్వాల దృష్టి మౌలిక సదుపాయాల నిర్మాణం, డిజిటల్ సాంకేతికత, ఆంగ్ల మాధ్యమం వంటి అంశాలపై ఎక్కువగా కేంద్రీకృతమవుతోంది. ఇవన్నీ అవసరమే. కానీ పాఠశాలే లేకపోతే ఈ సంస్కరణలన్నీ కాగితాలకే పరిమితమవుతాయి. ముందుగా ప్రతి గ్రామానికి ప్రభుత్వ పాఠశాల అందుబాటులో ఉండాలి. తర్వాత దాని నాణ్యతను పెంచాలి. ఇదే సరైన క్రమం.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే భిన్నంగా మెరుగైన ప్రభుత్వ విద్యను పునరుజ్జీవింపజేస్తామని, విద్యను రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన ఆయుధంగా మార్చుతామని ఎన్నికల సమయంలో
ప్రజలకు హామీ ఇచ్చింది. ఆ హామీలను ఇప్పుడు కార్యరూపంలో చూపించే సమయం వచ్చింది. ఆకునూరి మురళి ఐఏఎస్ కమీషన్, ప్రొఫెసర్. హరగోపాల్, ప్రొఫెసర్.శాంతా సిన్హా ప్రొఫెసర్. విశ్వేశ్వర రావు ,ప్రొఫెసర్. లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ .కంచె అయిలయ్య మెదలైన వారు అనేక విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు.వాటిని అమలు చేయకుండా రెండున్నర సంవత్సరాల సమయాన్ని
హృదాచేసి ఇప్పుడు ప్రభుత్వ పాఠశాల సంఖ్యను తగ్గిస్తానని ప్రకటించడం సరైంది కాదు. వాటిని ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడం ద్వారా ఆ హామీలకు అర్థం వస్తుంది. ఖాళీ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పన, ప్రతి పాఠశాలకు పూర్తి స్థాయి ఉపాధ్యాయ బృందం, బడ్జెట్ 15-20 శాతానికి పెంచటం, సమర్థవంతమైన విద్యా పరిపాలన, గ్రామస్థాయి ప్రజల భాగస్వామ్యం ఇవే ప్రభుత్వ విద్యకు కొత్త ఊపిరి పోస్తాయి.

ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడితే నష్టపోయేది ఒక్క విద్యాశాఖ మాత్రమే కాదు. యావత్ తెలంగాణ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. విద్యా అసమానతలు పెరిగితే సామాజిక అసమానతలు మరింత తీవ్రమవుతాయి. నాణ్యమైన విద్య కొనుగోలు చేయగలిగినవారు ఒకవైపు, అవకాశం కోల్పోయిన పేద పిల్లలు మరోవైపు నిలిచే ద్వంద్వ సమాజం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితి రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల స్ఫూర్తికే విరుద్ధం.

అందుకే ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యాన్ని కాకుండా రాజ్యాంగబద్ధమైన బాధ్యతను ముందు పెట్టాలి. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను రాజకీయ విమర్శలుగా కొట్టిపారేయకుండా, ప్రజాస్వామ్య హెచ్చరికగా స్వీకరించాలి. అవసరమైతే విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలి. ప్రతి గ్రామం, ప్రతి పాఠశాల పరిస్థితిని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలి. ఆ తర్వాతే ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల విశ్వాసాన్ని పొందుతుంది.

భవిష్యత్తు తరాలకు ఇవ్వగలిగే గొప్ప ఆస్తి భూములు కాదు, భవనాలు కాదు, సంపద కాదు...నాణ్యమైన విద్య. ప్రభుత్వ పాఠశాలలను కాపాడటం అంటే కేవలం విద్యాసంస్థలను కాపాడటం కాదు. తెలంగాణ సామాజిక న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను, భావితరాల భవిష్యత్తును కాపాడటం. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ హెచ్చరికను గంభీరంగా పరిగణించి, పాఠశాలలను తగ్గించే దిశగా కాకుండా వాటిని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలి. అదే తెలంగాణ సమాజం ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిజమైన సమాధానం. అదే చరిత్ర ముందు నిలిచే బాధ్యత. అదే భావితరాల పట్ల నిర్వర్తించాల్సిన ధర్మం.




## థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దు



**జన సైన్యం సిటీ**

థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దని కోరుతూ తెలంగాణ పవర్ ప్లాంట్ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు పెద్ద మొత్తంలో నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా , విద్యుత్ ఉద్యోగుల వివిధ సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో నీళ్ల ,నిధులు ,నియామకాలు వస్తాయని తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రైవేటీకరణ పేరుతో ఉద్యోగుల కుటుంబాల్లో చీకటి చాయలు అమ్ముకునే పరిస్థితి నెలకోదని వెంటనే ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ పవర్ ఎలక్ట్రాసిటీ జాక్ తోపాటు, ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 49వ డివిజన్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఫారమ్‌లను అందజేయాలి




కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ .. ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా, ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాలని 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ప్రజలను కోరారు. బి ఎల్ ఓ ల ద్వారా అందిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను ఓటర్లు ఈ క్రింది విధంగా పూర్తి చేయాలని వివరాలు తెలియజేస్తూ సూచించారు.పార్ట్ 1: 2002లో ఓటు హక్కు కలిగి ఉన్న వారి వివరాలు,పార్ట్ 2: తల్లి లేదా తండ్రి వివరాలు,పార్ట్ 3: ప్రస్తుత నివాస వివరాలు ఫారమ్‌పై ఫోటోను అంటించాలని తెలిపారు.పూర్తి చేసిన ఫారమ్‌లను స్వయంగా అందజేయడానికి జూలై 7, 8. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు. సనాతన ధర్మం ఆఫీస్, భాగ్యనగర్ రోడ్ నెం. 6 లో సంప్రదించాలని సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కు వివరాలను సరిచూసుకోవాలని కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ 6 వ డివిజన్ బొమ్మకల్ లో ఎమ్మార్పీఎస్ (MRPS) ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ బొమ్మకల్ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. తర్వాత కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోష్కి శంకర్ మరియు గాలిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానాన్ని కొనియాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని నిరంతరం ముందుకు నడిపిస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 6 వ డివిజన్ ఇన్చార్జర్ మిడిదొడ్డి కపిల్ మాధవ్ మరియు టిఆర్ఎస్ పార్టీ 6 వ డిజైన్ తోట కిరణ్ సిరిసిల్ల చంద్రయ్య గోష్కి నరసయ్య గోస్కి శివ గణేష్ గాలిపెల్లి బాలకృష్ణ గాలిపెల్లి నరేందర్ హస్త పురం వినయ్ పాల్గొన్నారు.




# ఎక్కడ చూసిన చెత్త చెదారం









కరీంనగర్ మున్సిపాలిటీ పాలక వర్గం పారిశుద్ధ్య పనులను గాలికి వదిలేసారు .ఎక్కడ చూసిన చెత్త చెదారం మార్కెట్ ప్రాంతాలలో మరియు గడియారం సర్కిల్ ల్లో సరిగా చెత్త తెయడం లేదు, పండ్లు కూరగాయలు ఉల్లిగడ్డలు కుళ్ళిన వ్యర్థాలు అన్ని ఇక్కడ నే వేస్తున్నారు, దీని వలన దుర్గందం వస్తుంది పార్కింగ్ ప్రాంతం లోపలికి రావడానికి కూడా దారి లేకుండ రోడ్డు ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు, ఇలా రోడ్డు ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నా ట్రాఫిక్ వారు కూడా పట్టించుకోవడం లేదు, అధికారులు ఎవరు పట్టి పట్టనట్లు ఉన్నారు .

# రైతులకు ఉచితంగా పత్తి విత్తనాల పంపిణీ




మండలంలోని స్థానిక రైతు వేదికలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్ లో భాగంగా రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ పత్తి విత్తనాలను రైతులు అధిక సాంద్రత పద్ధతిలో విత్తనాలు విత్తుకోవాలి. మొక్కలు ఎత్తు పెరగకుండా ఉండడానికి మెపి క్వాట్ క్లోరైడ్ను పిచికారి చేసుకోవాలి. మిగిలిన అన్ని పద్ధతులు కూడా సాధారణ పత్తి సాగులో లాగానే ఉంటాయి అని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల్ ఏవో సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారుల సేవలను ప్రతి ఒక్క రైతు తప్పక వినియోగించుకొని సాంకేతిక సలహాలను తీసుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను గడించాలని కోరారు ప్రభుత్వం పత్తి విత్తనాలను మరియు కంది విత్తనాలను సబ్సిడీలో అందిస్తుంది మరియు ఈ వర్ష భావ పరిస్థితులను అనుకూలంగా జూలై 15 వరకు ఆరుతడి పంటల విత్తనాలను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మైపాల్ రెడ్డి శివకుమార్ శ్రీధర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.


జనచిత్రం



# మాస్టార్స్ బ్యాడ్మింటన్
# కోచింగ్ ఆకాడమీ





కరీంనగర్ లోని డా. బీఆర్ అంబెడ్కర్ స్టేడియం లో  బ్యాడ్మింటన్ శిక్షణ లో అడ్మిషన్లు ప్రారంభం అయినవి విశాలమైన ఇండోర్ స్టేడియం లో ఆధునిక వసతులతో బాడ్మింటన్ రంగం లో నిపుణులైన కోచింగ్‌లచే బ్యాడ్మింటన్‌లో బాలురులకు మరియు బాలికలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వబడును. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే పేద విద్యార్థులకి ఫీజులో 50% రాయితీ తో పాటు శిక్షణ ఇవ్వబడును. అలాగే ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకి పాఠశాల తరుపున వచ్చిన వారికి ఫీజు లో 20% రాయితీ ఇవ్వబడును. బ్యాడ్మింటన్ లో శిక్షణ కాలం 3 నెలలు, అనంతరం వారికి బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడును. అందులో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతి బహుములతోపాటు మోడల్స్, సర్టిఫికెట్ ఇవ్వబడును. గృహిణులకు ప్రత్యేకంగా బ్యాడ్మింటన్ లో ప్రోత్సహించేందుకు అడ్మిషన్ నెలవారి ఫీజులో 20% రాయితీ ఇవ్వబడును. సీనియర్ సిటిజెన్ల కోసం బ్యాడ్మింటన్ లో ఉత్సాహం ఉన్నవారికి అడ్మిషన్ నెలవారి ఫీజులో 30% రాయితీ ఇవ్వబడును ముందస్తుగా అడ్మిషన్ తీసుకున్న వారికి రాయితీతో పాటు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

## ప్రత్యేకంగా ఒక గంటకు-కేవలం
## 300/-చొప్పున ఒక కోర్టు ఆటకు ఇవ్వబడును

మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ ఇండోర్ స్టేడియం క్రీడాకారుల సమయం?
ఉదయం 5 గంటల
నుంచి సాయంత్రం 10 గంటల వరకు.


పూర్తి వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
**9246966660**
ఇండోర్ స్టేడియం, మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ కరీంనగర్








# MASTERS BADMINTON ACADEMY KARIMNAGAR
## Dr. B.R. AMBEDKAR INDOOR STADIUM



హరి ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కుడుక మన్విత కు జన్మదిన శుభాకాంక్షలు



అక్షయ కు జన్మదిన శుభాకాంక్షలు

# సర్ ఓటర్ రీవిజన్ కార్యక్రమంలో యువత భాగస్వామ్యం కావాలి.



**జనసైన్యం సిటీ**

సర్ ఓటర్ రీవిజన్ కార్యక్రమంలో యువత భాగస్వామ్యం కావాలని రామడుగు తహసీల్దార్ దాసరి రాజమల్లు యువజన సంఘాల ప్రతినిధులను కోరారు.మంగళవారం నాడు రామడుగు మండల తహసీల్దార్ కార్యాలయంలో రామడుగు మండలంలోని పలు గ్రామాల యువజన సంఘాల ప్రతినిధులతో సర్ ఓటర్ రివిజన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి బిఎల్ఓ లకు మరియు అధికారులకు గ్రామంలోని యువజన సంఘాల ప్రతినిధులు యువకులు అందరు కూడా కలిసికట్టుగా సర్ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం అవ్వాలి, కొత్తగా వచ్చిన సర్ కు సంబంధించినటువంటి పత్రాలను నింపాల్సిందిగా యువతకు పిలుపునిచ్చారు. సర్ ఓటు నమోదుకు సంబంధించినటువంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ మీ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు సర్ ఓటర్ రీవిజన్ పత్రాలను నింపుతూ అధికారులకు సహకరించాలని, ప్రతి ఒక్క యువకులు దీనిని బాధ్యతగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువ సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. అనంతరం యువకులకు నమూనా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అరుణ్ కుమార్ ఆర్.ఐ రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, యువజన సంఘాల ప్రతినిధులు అంబటి వినోద్ కుమార్, శనిగర అర్జున్ కొలిపాక కమలాకర్, ముదిగంటి ఆనంద్ రెడ్డి, అక్షయ్, కోస్నా వెంకటరమణ రెడ్డి ,జవ్వాజి అజయ్, అనుపురం పరుశురాం , ఆరే వినోద్, పూసల వేణు, పోచంపల్లి నరేష్, కొల్లూరి అనిల్, కొత్తూరు చంద్రశేఖర్, మాదం శివ, కే. రమేష్, పూన్న కనకయ్య, కొత్త అనిల్, ఎం.తిరుపతి, మడ్డి మనోజ్, పి. అజయ్, సిహెచ్ మధు, కే శ్రీనివాస్ లతోపాటు వివిధ గ్రామాల యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఐటియు సి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.



**జనసైన్యం సిటీ**

ఏఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ యొక్క మహాసభకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని భవన నిర్మాణ కార్మికులకు టేకుమల సమ్మయ్య పిలుపునిచ్చారు.మంగళవారం రోజున తెలంగాణరాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య అధ్యక్షతన బద్దం ఎ ల్లారెడ్డి భవన్లో జరిగింది. ఈ సందర్భంగా టేకు మల్ల సమ్మయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 6, 7,8 తేదీల్లో జరిగే రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులకు ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రధానంగా సంక్షేమ బోర్డులో అవినీతి అక్రమాలను అరికట్టి బోర్డులో సభ్యులుగా కార్మిక నాయకులను చేర్చుకోవాలని, ల్యాప్స్ అయినా కార్డులను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పెండింగ్లో ఉన్నటువంటి క్లైమ్లను వెంటనే పరిష్కరించి కార్మిక లోకాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ పనులు చేసి 50 సంవత్సరాలు దాటిన కార్మికునికి 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని సహజ మరణానికి రెండు నుండి ఐదు లక్షల రూపాయల పెంచాలని ఆయన కోరారు. మెటర్నటీ, మ్యారేజ్ గిఫ్టును లక్ష రూపాయలకు పెంచాలన్నారు.తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ కూలి రేట్లు పెంచుతామని కొన్ని ప్రైవేట్ సంఘాలు వాటి నాయకులు వ్యక్తిగత లబ్ధి కోసం కార్మికులను తప్పుదోవ పట్టించేందుకు ఈనెల తొమ్మిదవ తేదీనకరీంనగర్ నగరం పనుల బందుకు పిలుపునిచ్చాయని ఆ యొక్క బంద్ కు ఏఐటీయుసీకి ఎలాంటి సంబంధం లేదని, ఆ యొక్క బంద్ లో ఏఐటియుసి కార్మికులు పాల్గొనడం లేదనిఆయన తెలిపారు. ఈనెల 12న జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో భవన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిట్టల సమ్మయ్య కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేగుల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కన్నం సదానందం, నగర కార్యదర్శి కసిభోసుల సంతోష చారి, గోదారి లక్ష్మణ్, బోయిని రాజయ్య,సుదర్శన్,అందే జంపయ్య రాజయ్య, అశోక్,సంపత్, కొమురయ్య, నాగుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో సీసీ కెమెరాల మరమ్మతులు - నూతన కెమెరాల ఏర్పాటు

**కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.**

కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎస్సై ఏ. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల మరమ్మతులు, నూతన కెమెరాల ఏర్పాటు చేపట్టారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ చౌరస్తాలో పనిచేయకుండా ఉన్న సీసీ కెమెరాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త కెమెరాలను అమర్చించారు. అలాగే పనిచేసే కెమెరాలకు అవసరమైన మరమ్మతులు చేయించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారు.అదేవిధంగా అంగడి బజార్ చౌరస్తాలో కూడా పనిచేయని సీసీ కెమెరాలను తొలగించి, నూతన కెమెరాలను ఏర్పాటు చేసి సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ పనులను ఎస్సై ఏ. నరేష్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయించారు.ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు పనిచేయడం వల్ల నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణతో పాటు ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రత కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎస్సై ఏ. నరేష్ కుమార్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.



# బంధాల వెలుగు బాధ్యతల పిలుపు



ఓ మనిషి ?
ఆస్తుల వెనుక పరుగు తీయకు
ఆత్మీయులను మరువకు
అంతస్తుల్లో తేడాలు చూపిస్తూ
అభిమానాలను చంపవద్దు
కష్టమొస్తే కాపాడే చేతులు
కావాలి బాధలు పంచుకోవాలి
బాధ్యతలు పెంచుకోవాలి
కన్నీళ్ళుతుడిచే బంధువులుండాలి
ఫోన్ స్క్రీన్ ల లోకం వదిలి
కలిసి కూర్చొని మాట్లాడాలి
కలహాలుమాని కులాసాలకు
వేదిక కావాలి కుటుంబం
బాధ్యత అంటే కేవలం
శుభకార్యాలకు రావడం కాదు
ఆపదలో ఉన్నపుడు అండగా
నిలబడడం నేను ఉన్నాను
అనే భరోసా ఇవ్వడం కలిమిలో
లేమిలో తోడు ఉండడం
పెద్దల మాటలకు గౌరవమివ్వడం
తల్లితండ్రులు పిల్లలకు మంచి
సంస్కారాన్ని నేర్పడం
బంధువులను పరిచయం
చేయడం చుట్టరికాల ప్రేమ
మాధుర్యాలకు పిల్లలను
చేరువ చేయడంపై శ్రద్ధ
పెట్టాలి పెద్దరికం ఉనికిని చాటాలి
సుఖాల్లో కలిసి నవ్వడం
ఎంత ముఖ్యమో
దుఃఖంలో తోడుగా
నడవడం అంతే ముఖ్యం
నిందలు వేసి దూరం కావడం
కాదు సర్దుకుపోయి బంధాన్ని
నిలబెట్టడం మన బాధ్యత
జీవితంలో రాజీ మార్గమే
నీ రహదారైతే ప్రశాంతత
నీకు చేరువౌతుంది
కలిసి ఉంటే కలదు సుఖం
అదే కదా అసలైన కుటుంబం
ద్వేషాల గోడలు కూల్చేద్దాం
ప్రేమల వంతెన కడదాం
కలకాలం నిలిచే ఆత్మీయతతో
కుటుంబ బంధాన్ని కాపాడు కుందాం
ఆస్తులు అంతస్తులు ఈరోజు
ఉంటాయి రేపు పోతాయి
కష్ట సుఖాల్లో తోడుండే
కుటుంబం బంధువులు
ఎప్పటికీ మనతోనే ఉంటారు
ఆపదలో ఉన్నపుడు
ఒకరికి ఒకరు అండగా
నిలవడం మన బాధ్యత
చిన్న చిన్న మనస్పర్థలు
వదిలేసి అహంకారాన్ని
పక్కన బెట్టి ఆప్యాయతతో
మనవాళ్లను మనం ప్రేమతో
గుండెలకు హత్తుకుందాం
ఉరుకుల పరుగుల జీవితంలో
ఆత్మీయతను మరువకుండా
క్షమాపణ అనే ఆయుధంతో
సర్దుకుపోతూ కుటుంబ
బంధాన్ని బలోపేతం చేద్దాం
పెద్దల ఆశీసులు తీసుకుంటూ
పిల్లలకు ప్రేమానురాగాలు
పంచుతూ కుటుంబ విలువల
సంరక్షణా యజ్ఞంలో
భాగస్వాములమై మన కుటుంబ
బంధాల భందుత్వాల వెలుగును
కలకాలం కాపాడుకుందాం
నవ్వుతూ పలకరిద్దాం
ప్రేమను పంచుదాం
మన ఇల్లే కాదు
ఈ జగమంతా మనదేనంటూ
"వసుధైక కుటుంబం"గా
కలిసి నడుద్దాం భారత్ కీర్తి
ప్రతిష్ఠలు పెంచుదాం.



నేదునూరి కనకయ్య

# అంగరంగ వైభవంగా శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు




కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్, అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయ16వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే విశేష పూజా కార్యక్రమాలు ప్రత్యేక హోమం, అభిషేకాలను. శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు మేయర్ కోలగాని శ్రీనివాస్ హాజరై, . ఆలయంలోని దైవ సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు మేయర్ కోలగాని శ్రీనివాస్ ను సత్కరించారు. వేద పండితులు మేయర్ శ్రీనివాస్ కు ఆశీర్వచనం అందించారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ కుంట రాజేందర్, మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్ ను ఆలయ కమిటీ సన్మానించింది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించారు.

ఈ వార్షికోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక శోభతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల రాజయ్య, సల్ల మల్లేశం , సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం, బండి కుమార్ , బూట్ల కరుణాకర్ , కొట్టాల శ్రీనివాస్ , చిందం అంజి, చిందం మనోహర్ ,మధు, కొత్తూరీ శ్రీనివాస్ , సిద్దయ్య లతోపాటు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్"ప్రక్రియను నెలరోజులు పొడిగించాలి

**జనసైన్యం సిటి**

రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల ఎన్యుమరేషన్ (సర్) ప్రక్రియను మరో నెల రోజుల పాటు పొడిగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కరీంనగర్ జిల్లా కమిటీ ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ప్రక్రియలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొని ఉందన్నారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు సగం కూడా ఓటర్లకు పంపిణీ జరగలేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో ప్రజలు ఈ ప్రక్రియ వైపు దృష్టి సారించడం కష్టంగా మారిందన్నారు.సామాన్య ప్రజల్లో సరైన అవగాహన లేదని, ఫారాలు నింపే విషయంలో ప్రజలు అనేక అనుమానాలు అపోహలకు లోనవుతున్నారన్నారు.ఓటర్ల అనుమానాలను నివృత్తి చేసే విషయంలో అధికారుల లోపం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఫారంలో తప్పులు నింపితే తమ ఓటు ఎక్కడ గల్లంతువుతుందోనని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలన్నారు. బి ఎల్ వో లు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల పేర్లు వివిధ కారణాలతో తొలగించారని గుర్తు చేశారు.ఇలాంటి సమయంలో ప్రజలు పారాల్లో వివరాలను నమోదు చేసి బి ఎల్ ఓ లకు అందజేయానికి మరింత సమయం అవసరమని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్ల అపోహాలు తొలగించి, సరళతరం చేయాలని సర్ ప్రక్రియ గడువును మరో నెల రోజులు ఆగస్టు 30 వరకు పొడగించాలన్నారు.




# మానసిక వికలాంగుల పాఠశాలలో ఉచిత ఆయుర్వేద మందుల పంపిణీ.




**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న మేధో వికలాంగుల ప్రత్యేక పాఠశాల లో చదివే విద్యార్థుల కోసం డాక్టర్ దాదీస్ ఆయుర్వేదిక్ నేచర్ క్యూర్ ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ వైద్య పరంగా తప్పకుండా కృషి చేస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్యశ్రీ వెంకట్రావు తెలిపారు.మంగళ వారం తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలంలో గల మేధో వికలాంగుల ప్రత్యేక పాఠశాల లో రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి కి చెందిన డాక్టర్ దాదీస్ ఆయుర్వేద, నేచర్ క్యూర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆయుర్వేద మందులు పంపిణీ చేసినారని ట్రస్ట్ చైర్మెన్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలిపారు. శిబిరంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,చుట్టు ప్రక్కల గ్రామాల వారు దాదాపుగా 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థ వ్యవస్థాపకులు వైద్యశ్రీ వెంకట్రావు మాట్లాడుతూ కొన్ని వేల వందల సంవత్సరాలుగా ఆయుర్వేద ప్రకృతి సిద్ధమైన మూలికలతో సుగంధ ద్రవ్యాలతో అందించే ప్రకృతి సిద్ధమైన వైద్యం తీసుకోవడంలో ఎన్నో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని, మానవ జీవన శైలిలో మనకు మనమే ఆరోగ్య సూత్రాలు పాటించడం వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడవని, జన్యుపరమైన,ఆహార అలవాట్ల వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల వల్ల ఎంతోమంది బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మేదో వికలాంగుల విద్యార్థులను చూస్తుంటే హృదయం చలించిపోతుందని, ఆ పిల్లల మానసిక స్థితిని అర్థం చేసుకొని వారికి విద్యా బుద్దులు నేర్పడమే కాకుండా వారి మేధస్సుతో వృత్తి విద్యను అభివృద్ధి చేసుకోవడం వారే స్వయంగా పేపర్ ప్లేట్స్, చాక్ పీసులు,క్యాండిల్స్, ఫినాయిల్ ఇతర వస్తువులు తయారు చేస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుందని,వారిని ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ చైర్మెన్ చాడ వెంకటరెడ్డి మరియు సభ్యులకు మా ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని, పిల్లల్లో మానసిక ఎదుగుదలకు,ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య సహాయం చేయడానికి డాక్టర్ దాదీస్ ఆయుర్వేదిక్ నేచర్ క్యూర్ ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మందులు అందిస్తామని,వారికి ఉన్న మంద బుద్ధి పోవడానికి, మేధో శక్తి పెంచడానికి మా ట్రస్ట్ వారికి తగిన మందులు ఇస్తామని వెంకట్రావ్ తెలిపారు. ట్రస్ట్ చైర్మెన్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి పిల్లల కోసం,వారి ఆరోగ్యం కోసం వైద్యశ్రీ వెంకట్రావు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు,ఇతరులకు ఎలాంటి ఫీజు లేకుండా వైద్య సేవలు అందించడం ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం సంతోషించ దగ్గ విషయమని వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలని,భవిష్యత్ లో కూడా ఇలాగే పిల్లలకు వైద్య సేవలు అందించాలని వెంకటరెడ్డి కోరారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో డి.డబ్ల్యూ.వో ఇనయతుల్లా,సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్,మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్,ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ కు సంబంధించిన డాక్టర్లు,వెంకటేశ్వర్లు, సాజిత్ సాహెల్ మరియు సిబ్బంది మానసిక వికలాంగుల పాఠశాల ట్రస్ట్ సభ్యులు గాజుల భగవాన్,బొజ్జపురి అశోక్ ముఖర్జీ, తేరాల సత్యనారాయణ,పాఠశాల అడ్మినిస్ట్రేటర్ బాల్ రాజ్,ప్రిన్సిపాల్ నాంపల్లి సతీష్,ఉపాధ్యాయులు, ఆయాలు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కథక్ నృత్య ప్రదర్శన




జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ లో మంగళవారం భారతీయ శాస్త్రీయ సంగీత నృత్య ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా మన సంస్కృతిని ప్రోత్సహించేందుకు ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి త్రిప్తి సవ్వల్ తో స్పిక్ మాకే అనే సంస్థ ద్వారా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కథక్, ఒడిస్సీ నృత్య ప్రదర్శన ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వహకులు మీడియాతో మాట్లాడుతూ.. 1977వ సంవత్సరం లో డాక్టర్ కిరణ్ సేథ్ స్థాపించిన లాభాపేక్ష లేని యువ జన సంస్థ అని, ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం విద్యార్థులకు భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంస్కృతి, యోగా, ధ్యానం, వర్క్‌షాప్ లతో పాటు, భారతీయ వార సత్వ సంప్రదాయాలను పరిచయం చేయడం ద్వారా ఎంతో ఆనందంగా ఉందన్నారు. త్రిప్తి సన్వాల్ – – కథక్, తులికా రెడ్డి –– ఒడిస్సీ అనే ఈ కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులలో భారతీయ వారసత్వంతో పాటు, శాస్త్రీయ కళల పట్ల అవగాహన, ఆసక్తిని పెంపోందించడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత, సృజనాత్మకత, క్రమ శిక్షణ లతో పాటు, భారతీయ సంస్కృతి పట్ల గౌరవ భావాన్ని పెంపోందించడంలో ఎంత గానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు జన్మంచి శ్రీనివాస్, మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీ లత, సి ఆర్ పి పురుషోత్తం చారి లతో పాటు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రవి ప్రసాద్, సతీష్, అశోక్, రంగ శ్రీనివాస్, కృష్ణ కుమారి, అతియా కౌసర్, విజయ లక్ష్మీ, పి ఈ టి అరుణ్, నాగ రాజు లతో పాటు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవయిత్రి వనపర్తి పద్మావతి శరీరదానానికి ముందుకు



**జనసైన్యం సిటీ**

ప్రముఖ కవయిత్రి, సామాజిక సేవకురాలు శ్రీమతి వనపర్తి పద్మావతి తన మరణానంతరం దేహాన్ని వైద్య విద్యార్థుల వైద్య విద్య, పరిశోధనల కోసం కాకతీయ మెడికల్ కళాశాలకు దానం చేయడానికి అంగీకరించారు. ఈ మేరకు శరీరదానానికి సంబంధించిన సమ్మతి పత్రాలపై ఆమె భర్త, విశ్రాంత తహసీల్దార్ చంద్రశేఖర్, కుమార్తె ప్రజ్వల, కుమారులు ప్రవీణ్, ప్రణీత్ సంతకాలు చేసి, నేడు కాకతీయ మెడికల్ కళాశాల అధికారులకు రెడ్ క్రాస్ సొసైటీలోని డేకేర్ సెంటర్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర , అవయవ, శరీరదాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి; వరంగల్ మహిళలు, వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కూరాకుల భారతి, ప్రధాన కార్యదర్శి టి. నిర్మల, కోశాధికారి జె. విజయలక్ష్మి, భారతి, పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మరణానంతరం శరీరదానం, అవయవదానం ద్వారా వైద్య విద్యాభివృద్ధికి, అనేక మంది ప్రాణాలను కాపాడటానికి విశేషమైన సేవ చేయవచ్చని పేర్కొన్నారు. శరీరదానం చేయడానికి ముందుకు వచ్చిన శ్రీమతి వనపర్తి పద్మావతిని వారు హృదయపూర్వకంగా అభినందించి, ఆమె నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు. అనంతరం వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, బంధుమిత్రులు, కవులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు శ్రీమతి వనపర్తి పద్మావతిని ఘనంగా సన్మానించి, ఆమె సేవా భావాన్ని ప్రశంసించారు. శరీరదానం వంటి మహోన్నత నిర్ణయాలు సమాజంలో మరింత అవగాహన పెంచి, మరెందరో ఈ దిశగా ముందుకు రావడానికి ప్రేరణ కలిగిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు సంగ శ్రీధర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంటా రజినీ రెడ్డి కవి రచయిత లు వేముల తిరుపతిరెడ్డి పంజాల ఐలయ్య గౌడ్ అడ్లూరి వెంకటేశ్వర్లు వేములవాడ రాధిక పెద్దపెల్లి స్పందన న్యూతి షర్మిల  అభినందనలు తెలియజేశారు.

# గంగనాల ఆయకట్టు మరమ్మత్తులు



**జనసైన్యం సిటీ**

గంగనాల ఆయకట్టు కాలువ ఎక్కడ నీరు లీకేజీ కాకుండా చూసి మరమ్మతులు చేస్తామని నీటిపారుదల శాఖ మెట్ పల్లి డిఈ ఈ మురళికృష్ణ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గోదావరి నది పైన ఉన్న గంగనాల మాట కాలువను స్థానిక రైతులు ప్రజాప్రతినిధులతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. మొదటి గల్మ చెక్కలగండి ప్రాంతంలో శిథిలవస్తుల ఉండగా నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్నట్లు డీఈఈ తెలిపారు. ఇటీవల సదర్ మాట్టు బ్యారేజ్ నిర్మాణం తో నిర్మల్ జిల్లా ప్రాంతా రైతుల కోసం సైడ్ వాల్ నిర్మాణం చేపట్టెందుకు ప్రయత్నం చేయగా రైతులు అడ్డుకున్నా ప్రదేశాన్ని సిబ్బంది రైతులతో కలిసి పరిశీలించారు. గంగనాల ఆయకట్టు కాలువ ద్వారా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి ,యామాపూర్ ,పకీరు కొండాపూర్, మల్లాపూర్ మండలంలోని నడికుట, మొగిలిపేట్ ,ఓబులాపూర్ ,సంగెం శ్రీరాంపూర్,దామరాస్ పెల్లి, వాల్గొండ గ్రామాలలో 6 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, గంగనాల ఆయకట్టు లీకేజీలు, కాలువ మరమ్మత్తుల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపి రైతులకు రెండు పంటలు పంటల చూస్తామని డి ఈ ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో  ఎఈఈ లు సాజీత్ ,చైతన్,కవిత,సర్పంచ్ తరి రామనుజం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి మురళి, లస్కర్ సత్తయ్య, గణేష్ రైతులు అరె రమేష్, దోనికెన రాజేష్, పుప్పాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం




**జనసైన్యం సిటీ**

ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్  సేవలు అభినందనీయమని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపీపీ నేరేళ్ళ దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్,ములరాంపుర్, ఫకిర్ కోండాపుర్  గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తోందని ఈ విద్య సంవత్సరం(2026-27) ప్రభుత్వ పాఠశాల లో చదివుకునే మొత్తం 91మంది విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోటు బుక్స్, షార్ట్ నోట్ బుక్స్ , స్టేషనరీ సంవత్సరానికి సరిపడ అందచేశారు.విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజల అభ్యున్నతికి ఉచిత అంబులెన్స్, ఆర్థిక సాయం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్, రాంప్రసాద్,సన్నీ,గాను, ప్రశాంత్ ,పాఠశాలల ఉపాధ్యాయులు ,విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

# తండాలకు మౌలిక వసతుల కల్పన వసతుల కల్పన లక్ష్యం



**జనసైన్యం సిటీ**

ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి తండా, గూడెంకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు పెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బంజారాల సీత్ల పండుగ వేడుకల్లో భాగంగా మంగళవారం పెగడపల్లి మండలం మద్దులపల్లి, ఏడు మోటాలపల్లి, రాజారాం తండాల్లో జరిగిన సీత్ల పండుగ వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి తండలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పెగడపల్లి మండలంలోని పలు తండాలను కలుపుతూ రూ. 68 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి వివరించారు. నియోజకవర్గంలోని తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు. మద్దులపల్లి గ్రామంలో గిరిజన భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మద్దులపల్లిలో గిరిజన భవన నిర్మాణానికి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రి ఆదేశించారు.

## జగన్నాథ రథయాత్ర విజయవంతం కావడానికి నగర ప్రజలు సహకరించాలి



**జనసైన్యం సిటీ**

కరీంనగర్ ఇస్కాన్ శ్రీ రాధా గోవింద మందిరం, జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సంయుక్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కరీంనగర్ పట్టణ భక్తకోటి సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలమ్ సూచించారు. ఈ రోజు ఇస్కాన్ నరహరి ప్రభు జీ నేతృత్వంలో జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు సీపీ గౌస్ ఆలమ్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేసి జిల్లా పోలీసు యంత్రాంగం సహాయసహకారాలను కోరగా స్పందించిన సీపీ మాట్లాడుతూ, ఈ రథయాత్ర సాఫీగా, ప్రశాంతంగా, భక్తి ప్రపత్తులతో కొనసాగడానికి కావలసిన భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లను చేస్తామని, నిర్వాహకులు సహకరించి భక్తులను చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరహరి ప్రభు జీ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన రథయాత్రతో పోల్చితే ఈ సారి భక్తులు అధికంగా పాల్గొంటారని, దానికి అనుగుణంగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా: నరహరి ప్రభు జీతో పాటు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ, సభ్యులు డాక్టర్ ఎల్ రాజభాస్కర్ రెడ్డి, లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, రాళ్లబండి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును కాపాడాలి




**జనసైన్యం సిటీ**

తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నెలల నుండి ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ జరుగుతున్న సందర్భంలో రాజకీయ పార్టీల కార్యకర్తలు, పౌర సమాజం, యువజన సంఘాలు, విశ్రాంత ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక చైతన్య సంస్థలు, వేదికలు, వాకర్ సంఘాలు, అత్యంత జాగ్రత్తతో 18 సంవత్సరాల పైబడిన యువతీ యువకుల నుండి అత్యంత వృద్ధులైన వారి ఓట్లను కాపాడవలసిన బాధ్యతను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్బులో ఎస్ ఐ ఆర్ సమస్యలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.  ఎన్నికల్లో ధనవంతులు ఓటు హక్కును ఉపయోగిస్తారని కేవలం పేద వర్గాలు మాత్రమే ప్రభుత్వాల తలరాతలు నిర్ణయిస్తారని అలాంటి ఓట్లు జాబితా నుండి గల్లంతు కాకూడదని అన్నారు. సంక్లిష్టమైన ఓటర్ నమోదు ఫారం నింపే  అవగాహన లేని ఓటర్లు అత్యధికంగా ఉన్న విషయాన్ని ఎలక్షన్ కమిషన్ అధికారులు, నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారులు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ జనాభాలో 15 శాతం ఉన్న వృద్ధుల ఓట్లు, ఆర్థికంగా సామాజికంగా పేద వర్గాల ఓట్లు ప్రజాస్వామ్యం మనగడకు కీలక పాత్ర పోషిస్తాయని విషయాన్ని ఎలక్షన్ అధికారులు, సిబ్బంది పౌర సమాజం నిర్లక్ష్యం చేయకూడదని  అన్నారు. పేద వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకే రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం వ్యవస్థల నిర్మాణం జరిగిందని అందులో ఓటర్ల జాబితా సవరణ అత్యంత ప్రాధాన్యత కలిగిందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారని, అందుకే పేదలు, దనికులు అక్షరాస్యులు నిరక్షరాస్యులు అనే విచక్షణ లేకుండా 18 సంవత్సరాలు పైబడిన ప్రతి పౌరునికి అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని అన్నారు. దేశంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నడుస్తున్న క్రమంలో అనేక అవకతవకలు వాస్తవ ఓటర్లను ఓటర్ల జాబితాలో కనిపించకుండా పోయిన కథనాలు ఎన్నో బీహార్ పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో చోటు చేసుకున్నాయని కథనాలు అనేకం వెలువడ్డాయని అన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమాలలో జరిగిన అక్రమాలతో కొన్ని రాష్ట్రాలలో పార్టీల తలరాతలు కూడా మారాయని పత్రికలు, ఇతర మీడియా సంస్థలు ప్రజాస్వామ్యవాదులు గగ్గోలు పెడుతున్న విషయాలను విస్మరించరానివని అన్నారు. గ్రామాల నుండి పట్టణాలకు పట్టణాల నుండి నగరాలకు లక్షలాదిమంది ఓటర్లు పౌరులు ఉద్యోగ ఉపాధి రీత్యా వలసలు వెళుతున్న పరిస్థితులలో ప్రత్యేక ఓటరు నమోదులో తప్పిపోయే ప్రమాదం కూడా పొంచి ఉందని ఓటర్ ఫామ్స్ నింపడానికి సరైన అవగాహన లేని ఓటర్లు అత్యధికంగా ఉన్న మన సమాజంలో ఎన్నికల సమయానికి పేదల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.  ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు6సుధాకర్ మాట్లాడుతూ ఓటరు చైతన్యం లేకపోవడం వల్ల జరిగే అనర్థాలు అవకతవకలు చోటు చేసుకుంటాయని పౌర సమాజం జాగ్రత్తగా సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థలను రాజ్యాంగ హక్కులను కాపాడడానికి అన్ని పౌర సంఘాలు చైతన్యంతో నిబద్ధతతో కృషిచేయాలని అన్నారు. బోగస్ ఓట్ల తొలగింపు ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు ప్రదేశాలలో ఉన్న ఓట్ల తొలగింపు లాంటివి చేసినప్పటికీ వాస్తవిక ఓటర్లకు అన్యాయం జరగకూడదని ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడకూడదని అందులో పౌర సమాజమే ప్రముఖ పాత్ర పోషించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.  ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బొమ్మినేని పాపిరెడ్డి, బి.సి ముస్లిం అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజ్ మహ్మద్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వీరమల్ల బాబురావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, శాంతి సంఘం నాయకులు దొమ్మాట ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

జనసైన్యం



## కరీంనగర్ లోని రిషి కన్వెంట్ స్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ పట్టణంలోని 37 వ డివిజన్ లో ఉన్న రిషి కన్వెంట్ స్కూల్‌లో డా. ఎం.ఏ. రెహ్మాన్ డెంటల్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్యులు డా. ఎం.ఏ. రెహ్మాన్, డా. కొత్తకొండ సందీప్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, నోటి ఆరోగ్య పరిరక్షణ, దంతాల సంరక్షణ, పరిశుభ్రత పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. అవసరమైన విద్యార్థులకు తగిన వైద్య సూచనలు అందించారు.

6-10 వ తరగతి విద్యార్థి విద్యార్థినిలు సుమారు గా 150 మంది దంత పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, రిషి కన్వెంట్ స్కూల్ చైర్మన్ కామరపు చిన్నప్ప పాల్గొని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వైద్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం అనంతరం పాఠశాల చైర్మన్ కామరపు చిన్నప్ప డాక్టర్స్ ని సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

## సైదాపూర్ కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**జనసైన్యం సిటి**

సైదాపూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ మౌలిక సదుపాయాల కోసం చేపట్టిన పలు నిర్మాణ పనులను పరిశీలించారు .డార్మిటరీ, మరుగుదొడ్లు, వంటగది ఇతర నిర్మాణ పనులను తనిఖీ చేశారు . నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతిలో పాఠ్యాంశాలు వింటున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి వారితో పాటు పాఠాలు విన్నారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి బోధన తీరును సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యా పురోగతి, వసతి సౌకర్యాలు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. సులభతరమైన అభ్యాస పద్ధతులను అమలు చేయాలని, తరగతి గదిలో ఉత్సాహమైన వాతావరణాన్ని సృష్టించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రతా ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎంపీడీఓ యాదగిరి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ కట్టా రవీంద్రాచారి, జీసీడీఓ ఉమారాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ చరిత్ర లో మొదటి సారి పేద మరియు సాధారణ భక్తురాలికి దక్కిన అరుదైన గౌరవం



**జనసైన్యం సిటి**

చెన్నైకి చెందిన శతాధిక వృద్ధురాలు నవనీతమ్మ జన్మ ధన్యమైంది. 116 ఏళ్ల వయసున్న సునీతమ్మ అలిపిరి మెట్ల మీద ఎక్కి స్వామివారి సన్నిధికి రావడం అనేది చరిత్రలో మొదటిసారి... ఇంతటి వృద్ధురాలు అలిపిరి మెట్లు ఎక్కి స్వామి కోసం వచ్చిందని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమెకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించాలని ఆమెను విఐపి గానే పరిగణించాలని ఆదేశాలు జారీ చేశారు... దీంతో టిటిడి ఆమెకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించింది... ఆమెను బస చేసిన గది నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు... టీటీడీ సిబ్బంది 5 ఆమెను దగ్గరుండి ఆలయంలోకి ఉద్యోగుల ప్రవేశద్వారం నుంచి తీసుకెళ్లారు... స్వామి సేవకు ఆమెను ఒక్కదానిని తీసుకెళ్లి స్వామి సేవలో పాల్గొనేట్టు చేసి ఆ తర్వాత వేద పండితులు ఆశీర్వచనం చేసి, ప్రసాదం అందించి, సత్కరించి పంపించారు... తన జన్మ ధన్యమైందని సునీతమ్మ చెప్పింది...

## కొనసాగుతున్న తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ



**జనసైన్యం సిటి**

నగరంలోని సుభాష్ నగర్ బౌద్ధ విగ్రహం చౌరస్తాలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకురాలు ఆసియా సుల్తానా ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరూ ఈరోజు అన్ని రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని అందుకే ఈ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా ఉద్యమకారుల సంక్షేమాన్ని చేపట్టాలని వారు అన్నారు అదేవిధంగా కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకున్న ఈ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత బీసీల సంక్షేమాన్ని మరిచిందన్నారు అందుకే వచ్చే నెల 6న ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో హైదరాబాదులో ఒక పదివేల మందిని బీసీలను సమీకరించి రిజర్వేషన్ మీద ఈ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని ఎండగట్టేందుకు కవితమ్మ పిలుపునిచ్చిందని అందుకే ఆగస్టు 6న కవితమ్మ నాయకత్వంలో హైదరాబాదులో జరిగే బీసీ శంఖారావాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా నుండి కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ మేకల తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్ ఆదివాసి శుభాకాంక్షలు శ్రీనివాస్ మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుడిగ పరుశరాములు గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ గాలి పెల్లి రత్నాకర చారి జంగా అపర్ణ జైపాల్ రెడ్డి ఎండి రజీ హుస్సేన్ ఎండి సుల్తానా హతహార్ పల్లె శారద గుర్రం సత్యం గౌడ్ నగునూరి రమేష్ గుగులోతు దివ్య పూజ సుశీల వాణి కుదాడి రజిత జీవన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## గట్టుదుద్దెనపల్లి సంఘం చైర్మన్ గా చార్జ్ తీసుకున్న గంగుల



**జనసైన్యం సిటి**

మానకొండూర్ మండలం గట్టు దుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గా గంగుల రాంరెడ్డి మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే సంఘం డైరెక్టర్లుగా బాకారపు సమ్మయ్య, కంకణాల రామ్మోహన్ రెడడి, పి.కనక రాజేశం, చిలుముల అంజలీదేవి, కనకం ఎల్లయ్య, యాళ్ల సుధాకర్ రెడ్డి, గోస్కుల భూమయ్య, మంద వీరయ్య, పెద్ది శ్రీశైలం, మహ్మద్ రజియా, రెడ్డి రవి ప్రమాణం చేశారు. అనంతరం గంగుల రాంరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ యమునారాణి, ముఖ్యకార్యనిర్వహణాధికారి మడ్డి తిరుపతి, కె.ప్రవీణ్, మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేశ్, పార్టీ నాయకులు కరివేద సత్యనారాయణ రెడ్డి, కనకం కుమార్, మాతంగి సహదేవ్, మర్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**జనసైన్యం సిటి**

ఈ సందర్శనలో హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు,ఎన్ సి డి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ ,పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు. స్టాఫ్ మరియు ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ లెవల్లో సర్పంచ్ ,వార్డు మెంబరు ,ఆశా కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త, ఏఎన్ఎం మరియు పంచాయతీ సెక్రెటరీ కలిసి ప్రతి వారము మీటింగ్ పెట్టుకుని ఫీవర్ సర్వే ,మెడికల్ క్యాంపు , ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని చర్చించాలని సూచించారు, ఎ-నఖదీ కు ఫీవర్ శాంపిల్స్ను రెగ్యులర్గా పంపించాలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ముందస్తుగా మెడికల్ క్యాంపు గురించి డేట్స్ మరియు స్థలము తెలియజేయాలి, పరిసరాల పరిశుభ్రత డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ మరియు వెక్టార్ బాండ్ వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేయాలి, పాము కాటు మరియు కుక్కకాటుకు సంబంధించిన మందులను నిల్వ ఉంచుకోవాలి, సిబ్బందికి సెలవులు అవసరమైనచో ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలి అని తెలియజేశారు, గర్భవతుల చెకప్స్ ,అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలన్నారు 13 సం,,ల వయస్సు పైబడిన వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన అందరిని రీస్క్రీనింగ్ చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు. 14 సంవత్సరము నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు ఉన్నారు.